


కొత్తగూడ పార్కులో వాకర్స్‌తో మాట్లాడుతూ ఓటు వేయాలని కోరుతున్న అభ్యర్థి రవికుమార్‌యాదవ్

అవకాశమిస్తే.. ప్రజాసేవ చేస్తా..



కొత్తగూడ పార్కులో సీనియర్ సిటిజన్‌ను సత్కరిస్తున్న బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి/రాయదుర్గం: బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇస్తే అయిదేళ్ళ పాటు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ వాకర్స్‌ను కోరారు. బుధవారం కొండాపూర్ డివిజన్ కొత్తగూడ పార్కులో వాకర్స్ కలుస్తూ బీజేపీ కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు బీజేపీని ఆదరిస్తున్న తీరు చూస్తే గెలుపు ఖాయంగా కనిపిస్తోందన్నారు. ప్రతి కాలనీ, బస్తీల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాధాకృష్ణయాదవ్, మహిళా మోర్చా కన్వీనర్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

సమ న్యాయం లక్ష్యం..

మియాపూర్, కొండాపూర్ డివిజన్‌లలోని ప్రేమ్‌నగర్, సిద్దిక్‌నగర్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. మసీదుబండలోని పార్టీ కార్యాలయంలో అభ్యర్థి రవికుమార్‌యాదవ్ వారికి బీజేపీ కండువాలను వారికి కప్పి ఆహ్వానించారు. అందరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా సాగుతామన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల మద్దతు

శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్‌కు ఎమ్మార్పీఎస్ శేరిలింగంపల్లి నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బుధవారం మసీదుబండలో రవికుమార్ తండ్రి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్‌ను కలిశారు. అనంతరం వారు తమ మద్దతును ప్రకటిస్తూ సత్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జీ గణేష్‌మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి ఐత రమేష్‌మాదిగ, నాయకులు నరేష్, ప్రేమ్‌కుమార్, సుధాకర్, రాజేష్, సాయి కాలనీ, బస్తీలలో ప్రచారానికి తరలివెళ్ళారు.నానక్‌రాంగూడలోని రాజ్యాంగ నిర్మాణ బీఆర్‌అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు గణేష్, రమేష్ మాట్లాడుతూ బీజేపీ జెండాను శేరిలింగంపల్లిలో ఎగిరేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

యువత చేరిక

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజురోజుకి బీజేపీకి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం వివేకానందనగర్ డివిజన్‌లో యాదగిరి ఆధ్వర్యంలో కమల ప్రసన్న నగర్, వెంకటేశ్వరనగర్, బాగ్ అమీర్ నుంచి యువకులు, మహిళలు పార్టీలో చేరారు. వారికి కాషాయ కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్‌యస్ పార్టీల ద్వంద్వ వైఖరి ప్రజలకు అర్థమైందని ఈసారి బీజేపీకి పట్టం కట్టడానికి ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

టెలికామ్‌నగర్‌లో ప్రచారం

రాయదుర్గం: శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపు ఖాయమని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని టెలికామ్‌నగర్‌లో ఆయన బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర మంత్రి అమిత్‌షా నాయకత్వంలో కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చూసి బీజేపీకి పట్టం కట్టాలనే భావన ప్రజల్లో ఉందన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న రవికుమార్‌యాదవ్



టెలికామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



నానక్‌రాంగూడలో ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు




ఓల్డ్ హఫీజ్‌పేట్ గ్రామంలో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ తదితరులు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్‌పేట్ గ్రామం, సాయికాలనీ, యూత్ కాలనీలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రజలు మార్పు కావాలని కోరుకుంటున్నారన్నారు. ఉమ్మడి హఫీజ్‌పేట్ డివిజన్ పరిధి ఉన్నప్పుడు ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన వెన్నంటే ఉన్నానని ఇప్పుడు నియోజకవర్గం మొత్తం సేవ చేసే భాగ్యం కలిగిందని, దానికి ప్రజల ఆశీర్వదించాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్‌యేనని పార్టీ రాబోయే రోజుల్లో చెప్పిన 6 గ్యారంటీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందన్నారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్తం గుర్తుకే ఓటేయండి

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ జగద్గిరిగుట్ట వెంకటేశ్వరనగర్, మాధవరావునగర్, ఆల్విన్ కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ గెలుపే లక్ష్యంగా బుధవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉప్పల విద్యాకల్పన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో జనసందోహం

అన్ని వర్గాల వారికి సముచిత స్థానం

శేరిలింగంపల్లి: కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం ఉంటుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ స్పష్టం చేశారు. బీజేపీకి చెందిన నేషనల్ కమిషన్ ఫర్ మైనార్టీస్ ప్యానల్ మెంబర్ సైపుల్లాఖాన్, బీజేపీ ఎన్‌డీఆర్‌పీఎస్ తెలంగాణ మోర్చా ప్రతినిధి లలితారాణి రాజ్‌పుత్, నేషనల్ మైనార్టీ మోర్చా తెలంగాణ సోషల్ మీడియా ఇన్‌చార్జి ఫరూఖ్‌అలీలు జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.

గోపన్‌పల్లిలో రోడ్ షో..

రాయదుర్గం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోపన్‌పల్లిలో బుధవారం సాయంత్రం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవయే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో విద్యాకల్పన ఏకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు



ఓల్డ్ హఫీజ్‌పేట్‌లో వృద్ధురాలితో మాట్లాడుతున్న అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దాం...



ఆల్విన్‌కాలనీ చివరి బస్టాప్‌లో జరిగిన ఎన్నికల సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, పక్కన ఆరెకపూడి గాంధీ తదితరులు



బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి హారతి ఇస్తున్న మహిళలు

ఆల్విన్‌కాలనీ: హైదరాబాద్ మహానగరంను కోట్లాది రూపాయలు వెచ్చించి అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దామని కేటీఆర్ అన్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్‌యస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ప్రస్తుత పథకాలు కొనసాగాలన్నా, మరిన్ని పథకాలు రావాలన్నా సీఎం కేసీఆర్‌కే సాధ్యమన్నారు.బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్‌కాలనీ చివరి బస్టాప్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్‌యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ కేటీఆర్ రోడ్డు షో నిర్వహించారు. కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్ గౌడ్, శ్రీనివాసరావు, మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీలో బుధవారం సాయంత్రం మంత్రి కేటీఆర్ రోడ్ షోతో పాటు కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. కాలనీ మొత్తం గులాబీమయంగా మారింది. డీజే, నాయకులు, కార్యకర్తలు డ్యాన్సులతో హోరెత్తించారు. కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, హమీద్ పటేల్, డివిజన్ అధ్యక్షులు గౌతమ్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. డివిజన్ నాయకులు దాత్రీ గౌడ్ ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలతో హ్యాట్రిక్ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ఫ్లకార్డులు ఆకట్టుకున్నాయి.

మియాపూర్ : రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్‌దే గెలుపు అని, శేరిలింగంపల్లిలో భారీ మెజార్టీతో గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని పలుకాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గురించి తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా మ్యానిఫెస్టో ఉందన్నారు.

అభివృద్ధిని చూసి గాంధీకి ఓటేయండి

రాయదుర్గం: తొమ్మిదిన్నరేళ్లకాలంలో శేరిలింగంపల్లిలో చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గాంధీని గెలిపించాలని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టిసాయిబాబా కోరారు. గచ్చిబౌలి డివిజన్‌లోని టెలికామ్‌నగర్‌లో ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ కరపత్రాలను అందించి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు గణేష్‌ముదిరాజ్, శ్రీనుపటేల్, రాజునాయక్, నారాయణ, గోవింద్, రమేష్‌గౌడ్,చెన్నం రాజు, వార్డు, ఏరియా కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ఖాజాగూడ మహిళలు

గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టిసాయిబాబా బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే నల్లగండ్లకు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు.

బీఆర్ఎస్ గెలుపును ఆపలేరు

హఫీజ్‌పేట్: శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని చందానగర్ కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చందానగర్ డివిజన్‌లోని వేముకుంటకాలనీలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తికి అవకాశం కల్పించాలన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం

భాగ్యనగర్‌కాలనీ: హెచ్‌యంటి శాతవాహననగర్‌లో బుధవారం హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బీఆర్‌యస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌యస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



టెలికామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కొమిరిశెట్టి సాయిబాబా



చందానగర్ వేముకుంటలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి



ఖాజాగూడలో బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీలో చేరిన నల్లగండ్లవాసులు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షం

- రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ
- బీజేపీకి గుణపాఠం తప్పదు
- అభివృద్ధి కొనసాగాలంటే కారుకు ఓటెయ్యండి
- బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి



తెల్లాపూర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శంకర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, 11సార్లు రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌కు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలు చేసిన అభివృద్ధి ఏమిటో గమనించాలని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల, వెలిమెల తండా, ఈదుల నాగులపల్లి, కొల్లూరు, కొల్లూరు తండా, ఉస్మానగర్ వార్డుల్లో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణ కోసం తెల్లాపూర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చి మెరుగైన పరిపాలన అందిస్తున్నామన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు స్థానిక కోట ద్వారా 10 శాతం ఇళ్లను మున్సిపల్ పరిధిలోని ప్రజలకు కేటాయించినట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, పార్టీ అధ్యక్షులు దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, సుచరిత కొమరయ్య, చిట్టి ఉమేష్, శ్రీశైలం, బాబ్జి, జ్యోతి శ్రీకాంత్‌రెడ్డి, లచ్చిరామ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, రమేష్, నరసింహ, శ్రీపాల్, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీకి స్థానం లేదు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): మతతత్వమే ఎజెండాగా పనిచేస్తున్న బీజేపీకి తెలంగాణలో స్థానంలేదని బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గడీల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షుడు కోటి శంకర్, భారతినగర్ డివిజన్ అధ్యక్షుడు మన్నె శ్రీకాంత్, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజుయాదవ్ తదితరులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో భారతినగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

పటాన్‌చెరు: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తుమ్మల రుశ్వంత్‌రెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగమయ్య కాలనీలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు తుమ్మల ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, బిజిలి శ్రీరాములు, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పెద్దింటి దీపక్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ సభ్యులు నిఖిల్‌రెడ్డి, సుశాంత్‌రెడ్డి, బోయిని సందీప్, బీఆర్ఎస్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

సొంతగూటికి కౌన్సిలర్ మల్లేష్

ఇటీవల పార్టీ మారిన అమీన్‌పూర్ మున్సిపాలిటీ 19 వార్డు కౌన్సిలర్ సదువుల మల్లేష్ బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ నరసింహగౌడ్, సీనియర్ నాయకులు సపానదేవ్, విజయభాస్కర్‌రెడ్డి, మాణిక్యప్రభు, రామచంద్రారెడ్డి, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేరు

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పటాన్‌చెరు కార్పొరేటర్ కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్ అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో బీఆర్ఎస్ నేత విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి మహిపాల్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, నాయకులు మల్లేష్‌యాదవ్, బబుల్‌రెడ్డి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.



అమీన్‌పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిక

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండల పరిధిలోని ముత్తంగి గ్రామ పరిధిలోని న్యూటౌన్ కాలనీకి చెందిన పలువురు యువకులు నిజాముద్దీన్‌బాబా ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గడీల శ్రీకాంత్‌గౌడ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముత్తంగి, ఇస్నాపూర్ మొబైల్‌షాప్స్ అసోసియేషన్ సభ్యులు, హ్యామండ్ పవర్ సొల్యూషన్ లిమిటెడ్ కార్మిక యూనియన్ సభ్యులు బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. పటాన్‌చెరు వైస్‌ఎంపీపీ స్వప్నశ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, మెరాజ్‌ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, వార్డుసభ్యులు అంజద్, రవి, షకీల్, సల్మాన్, ఎస్ఆర్‌కే యువసేన సభ్యులు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డికి మద్దతుగా స్థానిక నాయకులు బుధవారం ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో వైస్‌ఎంపీపీ మంజుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.



కానుకుంట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ఎంపీటీసీ స్వాతి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.